# కడియం ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు నిరంతర సేవలు






## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య -- డాక్టర్ నజీర్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షల వెల్లువ!

### - నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించిన 'పవర్' దినపత్రిక యాజమాన్యం

(వరంగల్-పవర్):

సమాజ సేవే పరమావధిగా, నిరుపేదలకు సేవలందించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య, డాక్టర్ నజీర్ దంపతులకు 'పవర్ దినపత్రిక' తరపున వివాహ వార్షికోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు.వైద్య వృత్తితో పాటు 'కడియం ఫౌండేషన్' స్థాపించి వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ఎంతో మంది నిరుపేదలు, అనాథలు మరియు విద్యార్థులకు నిరంతరం అండగా నిలుస్తూ డాక్టర్ కడియం కావ్య - డాక్టర్ నజీర్ దంపతులు సమాజంలో ఆదర్శంగా నిలిచారు. వైద్య రంగంలోనే కాకుండా సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఈ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంగా జీవించాలని 'పవర్' దినపత్రిక ఆకాంక్షిస్తోంది.

**అభిమానులు, నేతల శుభాకాంక్షల వెల్లువ:**

ఎంపీ కావ్య - డాక్టర్ నజీర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా శుభాకాంక్షల వెల్లువ కురిసింది. కడియం యువసేన నాయకులు, వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున ఈ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



## సర్పంచ్ సినపెల్లి రాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి, అరూరి

### - ఓదెలు చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే

(వర్ధన్నపేట-పవర్):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సినపెల్లి రాజు గారి తండ్రి ఓదెలు గారు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ గారితో కలిసి బుధవారం (ఆగస్టు 26) ఉప్పరపల్లిలోని వారి నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా దివంగత ఓదెలు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న సర్పంచ్ సినపెల్లి రాజుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఓదెలు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

## మచిలీ బజార్‌లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

### మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం: కాంగ్రెస్ యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి





(వరంగల్-పవర్):

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్ మచిలీ బజార్‌లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి అల్లుడు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు శ్రీ విష్ణువర్ధన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి గారు ముస్లిం సోదరులందరికీ మిలాద్ ఉన్ నబీ పర్వదిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త లోకానికి బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం మరియు ఐక్యత వంటి దివ్యమైన విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని ఆకాంక్షించారు. సమాజంలో మతసామరస్యం వర్ధిల్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# ములుగు నియోజకవర్గంలో రూ. 4.46 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్క







### - ప్రజా పాలనలో ప్రగతి బాటలో ములుగు: మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)
### - ఏటూరునాగారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల ప్రారంభోత్సవం
### - మంగపేటలో చేయూత పింఛన్ల పంపిణీ.. పలు గ్రామాల్లో విస్తృత పర్యటన

(ములుగు-పవర్):

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా పాలనలో ములుగు నియోజకవర్గం అభివృద్ధి బాటలో వేగంగా దూసుకుపోతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రారంభోత్సవాల్లో మంత్రి సీతక్క విస్తృతంగా పాల్గొన్నారు.

రూ. 4.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన:

తాడ్వాయి, ఏటూరునాగారం వ్యవసాయ మార్కెట్ యార్డుల అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేసి, మొత్తం రూ. 4.46 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు ఏటూరునాగారంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి, శివాపూర్, గోగుపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువలను ప్రారంభించారు.

సంస్కృతికి గౌరవం --- పేదలకు చేయూత:

ములుగు జిల్లా రామచంద్రాపూర్ గ్రామంలో బంజారా సోదర సోదరీమణులు ఘనంగా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. మంగపేట మండలంలో అర్హులకు 'చేయూత' పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం మల్లూరు మామిడిగూడెంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయాన్ని ప్రారంభించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:

అనంతరం కమలాపూర్, వాడగూడెం, రాజ్‌పేట, దోమేడ గ్రామాల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో ప్రగతి వెలుగులు నింపడమే మన ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**-- పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# 30న దళిత మహాసభను విజయవంతం చేయాలి

**వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ పసునూరి భాస్కర్**

ఖిలా వరంగల్, ఆగస్టు 26( పవర్



ఈనెల 30న హనుమకొండ లోని హయగ్రీవ చారి గ్రౌండ్లో నిర్వహించనున్న దళిత మహాసభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ పసునూరి భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరవుతున్న సందర్భంగా వరంగల్ జిల్లాలోని దళితులందరూ ఈ నెల 30న జరుగు మహాసభను విజయవంతం చేయాలని కోరారు. వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ ఆదేశాల మేరకు దళితులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# హనుమకొండలో ABC ఫ్యామిలీ సెలూన్' నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది: వరంగల్ ఎంపీ**



(హనుమకొండ-పవర్):

హనుమకొండ బాలసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ABC ఫ్యామిలీ సెలూన్' బ్రాంచ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు బుధవారం ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్‌లోని ఆధునిక వసతులను పరిశీలించిన ఎంపీ, నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దిన ఈ బ్రాంచ్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. స్థానికంగా నూతన వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న యువ పారిశ్రామికవేత్తలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ABC ఫ్యామిలీ సెలూన్ నిర్వాహకులు ప్రవీణ్, ప్రశాంత్ వ్యాపార రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెలూన్ సిబ్బంది, నిర్వాహకుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# బొమ్మినేని లీలా దేవి పార్థివదేహానికి నివాళు లర్పించిన శ్రీమతి నాయిని నీలిమా రెడ్డి

**కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే నాయిని సతీమణి**

(హనుమకొండ-పవర్):



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 57వ డివిజన్, అశోక్ కాలనీకి చెందిన బొమ్మినేని లీలా దేవి గారు నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమా రెడ్డి గారు బుధవారం వారి స్వగృహానికి వెళ్లారు. లీలా దేవి గారి పార్థివ దేహానికి పూలమాల వేసి భావపూర్వక నివాళులు అర్పించారు.అనంతరం లీలా దేవి గారి కుటుంబ సభ్యులను శ్రీమతి నీలిమా రెడ్డి గారు ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ తీరని లోటును తట్టుకునేందుకు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, సీనియర్ నాయకులు బంక సంపత్ యాదవ్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# గుడేప్పాడ్ స్టేజ్‌పై 'మత్తు' రాక్షసుల వికృత క్రీడ!

**– మద్యం మత్తులో మహిళలపై దాడికి దిగిన యువకుడిపై కేసు నమోదు!**

**– అర్ధరాత్రి దాటితే అరాచకం... తెల్లారేదాకా రచ్చ రచ్చ!**

**– ఊరిపై పడి సైకోల్లా ప్రవర్తిస్తున్న 'నైట్ గ్యాంగ్స్'.. భయం గుప్పెట్లో గ్రామస్తులు!**

**– పాత నేరస్థుడిపై రౌడీషీట్ తెరిచి, అక్రమ బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలి!**

(ఆత్మకూరు-పవర్):

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గుడేప్పాడ్ గ్రామంలో మత్తు పదార్థాల వాడకం పరాకాష్టకు చేరింది. అక్రమంగా లభిస్తున్న మద్యం మత్తుకు బానిసలైన కొందరు యువకులు అర్ధరాత్రి వేళల్లో గ్రామ వీధుల్లో తీవ్ర అరాచకం సృష్టిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు.

ఇటీవల ఒక యువకుడు మద్యం మత్తులో కాలనీల్లో బహిరంగంగా తిరుగుతూ మహిళలపై దాడికి దిగడం, బాటసారులను అసభ్యకర పదజాలంతో దూషిస్తూ తీవ్ర వేధింపులకు గురిచేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన ఆత్మకూరు పోలీసులు సదరు యువకుడిని అదుపులోకి తీసుకుని, మహిళపై దాడి మరియు మద్యం మత్తులో అల్లరి సృష్టించడంపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. కాగా, గతంలో పలు నేరారోపణలు ఎదుర్కొన్న ఒక పాత నేరస్థుడు (ఘుఎఙ్ఘఙ్శ్రీ ౯ాటవఅఇవతీ) మళ్లీ మత్తులో వీరంగం వేస్తూ, ఆకతాయి మూకలను ఏకం చేసి ఊరిపై పడి గొడవలకు దిగుతున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్ధరాత్రి 11 నుండి తెల్లవారుజాము 4 వరకు రోడ్లపై ఈ 'సైకో'ల హంగామా ఏంది?

అసలు రాత్రి మొదలైతే తెల్లారేదాకా దిగని మత్తులో వీధుల్లో తిరుగుతూ సైకోలా ప్రవర్తిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. "అర్ధరాత్రి 11 దాటినా, తెల్లవారుజామున 4 గంటల వరకు ఇళ్లకు వెళ్లకుండా గుడేప్పాడ్ స్టేజ్ నుండి ఆత్మకూరు ప్రధాన రహదారి వరకు బైక్‌లపై విచ్చలవిడిగా తిరుగుతూ బూతులు తిడుతున్న ఈ 'నైట్ గ్యాంగ్'లకు రోడ్లపై ఏం పని?" అని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిద్రపోతున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది.

రాత్రంతా షాపులు తెరిచే విక్రయాలు...

గుడేప్పాడ్ స్టేజ్ సమీపంలో ఉన్న కొన్ని షాపులు రాత్రంతా తెరిచే ఉంచి అక్రమంగా మద్యం విక్రయిస్తుండటంతో ఆ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా మారింది. అర్ధరాత్రి వేళల్లో అక్కడ గుమిగూడి మద్యం, సిగరెట్లు తాగుతూ కేకలు వేయడం, హంగామా చేయడం పరిపాటిగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా రాత్రంతా తెరిచి ఉంచుతున్న సదరు షాపులు, అక్రమ బెల్ట్ షాపులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని సీజ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ మద్యం సరఫరా చేసే 'కింగ్‌పిన్స్'పై దృష్టి పెట్టాలి:

ఈ అల్లరి మూకలకు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యం సరుకు ఎక్కడి నుంచి వస్తోంది? వీరి వెనుక ఉండి నడిపిస్తున్న అసలు సూత్రధారులు ఎవరు? అనే దానిపై ఆత్మకూరు పోలీసులు లోతుగా విచారణ జరపాలని కోరుతున్నారు. వీధుల్లో తిరిగే చిల్లర మూకతో పాటు, బెల్ట్ షాపులకు అక్రమ మద్యం సరఫరా చేసే ప్రధాన వ్యక్తులను పట్టుకుంటేనే మండలంలో ఈ అరాచకాలకు శాశ్వత చెక్ పడుతుందని స్పష్టం చేస్తున్నారు.

రౌడీషీట్ తెరిచి కటకటాల్లోకి నెట్టాలి:

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న పాత నేరస్థులపై తక్షణమే రౌడీషీట్ తెరిచి కఠినంగా వ్యవహరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గుడేప్పాడ్ స్టేజ్ నుండి ఆత్మకూరు వరకు రాత్రి వేళల్లో ప్రత్యేక పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేసి, ఈ నైట్ గ్యాంగ్స్ ఆట కట్టించాలని ఆత్మకూరు సీఐ, ఎస్ఐలకు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

# అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ, పేదలకు సంక్షేమం: మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



(స్టేషన్ ఘన్‌పూర్-పవర్):

ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని, పేద ప్రజలకు సంక్షేమం, అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారు స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లాలోనే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరయ్యాయని, నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాల అభివృద్ధికి అహర్నిశం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లింగాల ఘన్‌పూర్, చీటూరులో రూ.1.34 కోట్లకు పైగా అభివృద్ధి పనులు:

లింగాల ఘన్‌పూర్ మండలం చీటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.45 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, అలాగే రూ.45 లక్షలతో నిర్మించిన తూర్పుపల్లి సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మరియు ప్రాథమిక పాఠశాలలో రూ.34 లక్షల 80 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ:

అనంతరం లింగాల ఘన్‌పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రఘునాథపల్లి మండలానికి సంబంధించిన కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అత్యంత భద్రతా ప్రమాణాలతో జారీ చేస్తున్న డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడిన ముఖ్య అంశాలు:

సాగునీటి విడుదల: రెండు, మూడు రోజుల్లో నవాబ్ పేట రిజర్వాయర్ నుండి సాగు నీరు విడుదల చేస్తాం. రైతులు సహకరిస్తే చీటూరుకు గోదావరి జలాలు తీసుకువచ్చి చెరువు నింపే బాధ్యత నాది.

డిజిటల్ రేషన్ కార్డులు: అత్యున్నత భద్రతా ప్రమాణాలతో జారీ చేస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా రేషన్ బియ్యం తీసుకోవచ్చు. ఈ స్మార్ట్ రేషన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గుర్తింపు కార్డుల్లా పనిచేస్తాయి.

చీటూరుకు నిధుల వరద: చీటూరు గ్రామానికి ఈ రెండున్నర ఏళ్ల కాలంలోనే రూ.2 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేశాను. మొదటిసారి చీటూరు గ్రామానికి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. గత 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పనితీరు ఎలా ఉంది... ప్రస్తుతం ఎమ్మెల్యేగా నా పనితీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలి. గత ఎమ్మెల్యే చీటూరు గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అయినా ఇచ్చాడా అని ప్రశ్నించారు. కానీ నేను చీటూరుకు 21 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశానని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ